# ఆదిలాబాద్ వార్త



మంచిర్యాల, కొమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్

బుధవారం 28, జనవరి 2026


## దొంగ పట్టాలు...

# దోచుకున్న లక్షలు




## చీటింగ్ కేసులో కంప్యూటర్ ఆపరేటర్ అరెస్ట్

తహసీల్దార్ కార్యాలయంలో

### అవినీతి బాగోతం.. వార్తకు స్పందన


పెంచికల్‌పేట్ తహసీల్దార్ కార్యాలయంలో
అవినీతి బాగోతం..!
* కంప్యూటర్ ఆపరేటర్ అక్రమాలు...
* పేద రైతుల నుంచి డబ్బులు వసూలు... పని శూన్యం
* స్థానిక పోలీస్ స్టేషన్ లో రైతుల ఫిర్యాదు
– పెంచికల్‌పేట్, డిసెంబర్ 26, ప్రభాతవార్త
2లో..


శనివారం 27, డిసెంబర్ 2025 2
పెంచికల్‌పేట్ తహసీల్దార్ కార్యాలయంలో
అవినీతి బాగోతం..!



రైతులను చీటింగ్ చేసిన కంప్యూటర్ ఆపరేటర్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు

**పెంచికల్‌పేట్, జనవరి 27, ప్రభాతవార్త**

పెంచికల్‌పేట్ తహసీల్దార్ కార్యాలయంలో అవినీతి బాగోతం అంటూ 2025 డిసెంబర్ 27 న ప్రచురితమైన వార్త కథనానికి నెల రోజులకి స్పందన లభించింది. పట్టా పాస్ పుస్తకాలు చేసి ఇస్తానంటూ రైతులను మోసం చేసిన కేసులో కార్యాలయంలో పని చేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్ పెద్దింటి రాకేష్‌ను మంగళవారం అరెస్ట్ చేసి రిమాండుకు తరలించినట్లు పెంచికల్ పేట్ ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు. తహసీల్దార్ కార్యాలయంలో రైతులకు మోసం జరిగిందంటూ గతంలో వెలువడిన కథనం సంచలనం సృష్టించగా, తాజాగా అదే అంశానికి బలమైన ఆధారాలతో కేసు వెలుగులోకి వచ్చింది. పెంచికల్ పేట్ తహసీల్దార్ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న పెద్దింటి రాకేష్ పెంచికల్ పేట్ మండలానికి చెందిన సుమారు 38 మంది రైతుల నుంచి రూ 20 లక్షల వరకు వసూలు చేసి మోసం చేసినట్లు పోలీసులు నిర్ధారించారు. ధరణి అమలులోకి రాకముందు ఉన్న పాత ప్రొసీడింగ్స్ ను డౌన్లోడ్ చేసి మొబైల్ లోని పిడిఎఫ్ ఎడిటర్ ద్వారా వివరాలు మార్చి, తహసీల్దార్ సంతకం చేసినట్లుగా నకిలీ సంతకాన్ని తర్జుమా చేయడంతో పాటు కార్యాలయ

మిగతా 2లో..



## ఏసీబీకి పట్టుబడ్డ హౌజింగ్ ఏఈ

**నార్నూర్, జనవరి 27, ప్రభాతవార్త:**

ఇందిరమ్మ ఇళ్ళ బిల్లులు మంజూరు కొరకు లంచం తీసుకుంటుండగా హౌజింగ్ ఏఈ దుర్గం శ్రీకాంత్‌ను ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. మండల కేంద్రానికి చెందిన మహిళ వద్ద ప్రభుత్వం ద్వారా మంజూరైన ఇంటి పునాది లెవల్ బిల్లు మంజూరు చేయుటకు ఇరవై వేలు డిమాండ్ చేశారు. మంగళవారం పది వేల రూపాయలు బాధితుల ఇంటివద్ద ఏసీబీ డీఎస్పీ మధు పట్టుకున్నారు.

## చెన్నూరును మోడల్ మున్సిపాలిటీగా తీర్చి దిద్దుతా

### పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి వివేక్



**చెన్నూరు రూరల్, జనవరి 27, ప్రభాతవార్త**

రాబోయే రోజుల్లో చెన్నూరు మున్సిపాలిటీని మోడల్ మున్సిపాల్టీగా తీర్చి దిద్దుతానని మంత్రి వివేక్ వెంకట స్వామి తెలిపారు. మంచిర్యాల జిల్లా స్థానిక చెన్నూరు మున్సిపాలిటీలోనీ 14వ వార్డులో సీసీ రోడ్లు సైడ్ డ్రైన్ పనులకు మంగళవారం రోజున శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకట స్వామి మాట్లాడుతూ చెన్నూరు మున్సిపాలిటీని మోడల్ మున్సిపాలిటీగా తీర్చి దిద్దుతామని అన్నారు. ఇందులో భాగంగానే 14వ వార్డులో మొన్ననే 95 లక్షల రూపాయల నిధులతో అభివృద్ధి పనులు చేసుకున్నామని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక వార్డులలో అన్ని కాలనీల్లో సీసీ రోడ్లు సైడ్ డ్రైన్ పనులు చేస్తున్నామని, మున్సిపాలిటీలో ఇంకా ఎక్కువ అభివృద్ధి పనులు జరగాలంటే రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోవాలని సూచించారు. అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## గుడిపేట 13వ బటాలియన్ కమాండెంట్‌కు రాష్ట్రపతి అవార్డు



**హాజీపూర్, ప్రభాతవార్త**

భారత ప్రభుత్వం హోం మంత్రిత్వ శాఖ ప్రకటించిన 2026 సంవత్సరానికి ప్రెసిడెంట్ పోలీస్ మెడల్‌కు అధికారుల జాబితాలో తెలంగాణ పోలీస్ శాఖకు చెందిన గుడిపేట 13వ బటాలియన్ కమాండెంట్ పి. వెంకటరాములు ఎంపిక య్యారు. ఈ అసాధారణ సేవలకు గుర్తింపుగా లభించిన ఈ గొప్ప సత్కారం పట్ల బటాలియన్ అధికారులు, సిబ్బంది సంతోషం వ్యక్తం చేశారు. ప్రెసిడెంట్ మెడల్ అనేది పోలీస్ శ్రేణిలో అత్యున్నత గౌరవాలలో ఒకటిగా పరిగణించబడుతుంది. దీనికి ఎంపిక కావడం ద్వారా వెంకటరాములు తన అచంచలమైన క్రమశీలత, అసాధారణ పనితీరు, పోలీస్ శాఖకు అందించిన అమూల్య సేవలకు సరైన గుర్తింపు పొందారు. గుడిపేట 13వ బటాలియన్‌లోని సిబ్బంది కమాండెంట్‌కు అభినందనలు తెలిపారు.

## సమ్మక్క సారలమ్మ జాతరకు వేళాయే..



– కాగజ్‌నగర్ రూరల్, జనవరి 27, ప్రభాతవార్త

5లో..

## దొంగ పట్టాలు...
# దోచుకున్న లక్షలు

(మొదటిపేజీ తరువాయి)

ముద్రను ముద్రించి అవే అసలైన పత్రాలుగా రైతులకు అందజేశాడు. ఈ క్రమంలో ఒక రైతు ఆన్లైన్ లో తన పట్టా వివరాలను పరిశీలించగా పత్రాలు నకిలీవని అనుమానం రావడంతో తహసీల్దార్ కార్యాలయాన్ని ఆశ్రయించాడు. అక్కడ అసలు విషయం వెలుగులోకి రావడంతో తహసీల్దార్ స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు ఎస్సై అనిల్ కుమార్ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టి నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. ఈ ఘటనతో తహసీల్దార్ కార్యాలయంలో లోతైన అవినీతి వ్యవస్థ ఉందన్న అనుమానాలు బలపడ్డాయి. ఈ కేసులో నిందితుడికి సహకరించిన అధికారులు లేదా మధ్యవర్తులు ఉన్నారా? అనే కోణంలో పోలీసులు విస్తృత దర్యాప్తు చేపట్టారు. సంబంధం ఉన్న ప్రతి ఒక్కరిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు.

# మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్, జనవరి 27, ప్రభాతవార్త:**



మున్సిపల్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డితో కలిసి మున్సిపల్ ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి రాణి కుముదిని జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో మున్సిపల్ ఎన్నికలను పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉన్నట్లు రాష్ట్ర ఎన్నికల అధికారికి వివరించారు. నామినేషన్ల స్వీకరణకు సంబంధించి అన్ని కేంద్రాల్లో తగిన ఏర్పాట్లు చేస్తున్నామని, ఎలాంటి లోపాలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేస్తూ, ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను వీడియో చిత్రీకరణ చేయాలని, ఎన్నికల విధులు నిర్వహించే అధికారులకు శిక్షణ తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. సరిపడా సిబ్బంది, బ్యాలెట్ పేపర్లు అందుబాటులో ఉంచుకోవడంతో పాటు, పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. అధికారులంతా సమన్వయంతో పనిచేసి ఎన్నికల ప్రక్రియను సజావుగా పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, జెడ్పి సీఈవో శంకర్, డీఈవో భోజన్న, మున్సిపల్ కమిషనర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కేంద్రంపై సింగరేణి కార్మికుల పోరుబాట

**- ఫిబ్రవరి 12న సార్వత్రిక సమ్మె**

**నస్పూర్, జనవరి 27, ప్రభాతవార్త**



కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 12న చేపట్టనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె నోటీసును సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) నాయకులు మంగళవారం శ్రీరాంపూర్ ఎస్వోటు జీఎం ఎన్. సత్యనారాయణకు అందజేశారు. శ్రీరాంపూర్ బ్రాంచ్ నాయకులు కస్తూరి చంద్రశేఖర్ నేతృత్వంలో ఈ కార్యక్రమం జరిగింది. కేంద్రం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని నాయకులు డిమాండ్ చేశారు. కోల్ ఇండియా బొగ్గు బ్లాకులను ప్రైవేట్ సంస్థలకు కట్టబెట్టకూడదని, కమర్షియల్ మైనింగ్‌ను వెంటనే రద్దు చేయాలని స్పష్టం చేశారు. కాంట్రాక్టు కార్మికులకు హై పవర్ వేతనాలు చెల్లించాలనే డిమాండ్‌తో పాటు పలు కార్మిక సమస్యల పరిష్కారం కోసం ఈ సమ్మె నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీపతి బానేష్, సాయిల శ్రీనివాస్, తుమ్మల కిషన్ రెడ్డి, తోడే సుధాకర్, నూనెటి శ్రీనివాస్, పోలు సంపత్ పాల్గొన్నారు.

# పారదర్శకమైన ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండాలి

**- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని - వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష**

**ఆదిలాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:**




రాష్ట్రంలో పారదర్శకమైన మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి, సీడీఎంఏ సెక్రటరీ శ్రీదేవి, ఉన్నతాధికారులతో కలిసి జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, మున్సిపల్, సంబంధిత అధికారులకు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ విసి హాల్ నుండి కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్ అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ, రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలలో ఎన్నికల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయినప్పటి నుండి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉంటుందని, నామినేషన్ ప్రక్రియ, పోలింగ్ కేంద్రాలు, ఎన్నికల సామగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రాలు, జోనల్, నోడల్ అధికారులు, పర్యవేక్షణ బృందాలు, పిఓలు, ఎపిఓలు, ఎన్నికల సిబ్బంది నియామకం ప్రతి అంశంలో జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తన నియమాలని ఖచ్చితంగా పాటించాలని, ఎన్నికల నిర్వహణలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పోలింగ్, నామినేషన్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. ఎన్నికలలో వినియోగించే బ్యాలెట్ బాక్సులు, సామగ్రి, బ్యాలెట్ ప్రింటింగ్ కు అవసరమైన ఏర్పాట్లు, నామినేషన్ స్వీకరణ కేంద్రంలో ఏర్పాట్లు చేయాలని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేయాలని తెలిపారు. పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగేలా పర్యవేక్షించాలని, స్వేచ్ఛగా, నిర్భయంగా ప్రజలు తమ ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగేందుకు అవసరమైన పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు శ్యామలాదేవి, రాజేశ్వర్ మున్సిపల్ కమిషనర్ రాజు, ఆర్డీఓ, డిఆర్డీఓ, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు అధితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలి



**- బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య**

**బెల్లంపల్లి, జనవరి 27, ప్రభాతవార్త**

బెల్లంపల్లి నియోజకవర్గం బెల్లంపల్లిలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అధ్యక్షతన జరిగిన బెల్లంపల్లి మున్సిపల్ ఎన్నికల సన్నాహక, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిలుగా హాజరైన బెల్లంపల్లి మున్సిపాలిటీ ఎన్నికల ఇంచార్జ్ లు నగేష్ ముదిరాజ్, గోగుల రవీందర్ రెడ్డి. ఈ సందర్భంగా సభాధ్యక్షులు, ముఖ్యఅతిథిలు మాట్లాడుతూ రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ప్రతీ బిఆర్ఎస్ కార్యకర్త సైనికునిలా పనిచేసి, బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు బెల్లంపల్లి మున్సిపాలిటీలో జరిగిన అభివృద్ధిని, అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి గ్యారెంటీ కార్డు ద్వారా ఇచ్చిన అమలుకాని హామీలను కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు బాకీ పడిన బాకీ కార్డును ప్రతీ ఒక్కరికీ వివరించి బెల్లంపల్లి మున్సిపాలిటీలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని, తద్వారా చైర్మన్ పీఠాన్ని కూడా కైవసం చేసుకుని భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు కెసిఆర్ కు బహుమతిగా ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నూనెటి సత్యనారాయణ, బెల్లంపల్లి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్, పట్టణ పార్టీ సమన్వయ కమిటీ చైర్మన్ ఎరుకల సుందర్ రావు, బిఆర్ఎస్వై పట్టణ అధ్యక్షుడు సబ్బని అరుణ్, బిఆర్ఎస్వి జిల్లా అధ్యక్షుడు బడికెల శ్రావణ్, నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, మాజీ జడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, ఏఎంసి, పిఏసిఎస్ చైర్మన్లు, డైరెక్టర్లు, ఇతర ప్రజాప్రతినిధులు, పార్టీ మండలాల, గ్రామాల, పట్టణ కమిటీల అధ్యక్షులు, సభ్యులు, అనుబంధ కమిటీల అధ్యక్షులు, సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనుల్లో నిరక్ష్యంతో ఇద్దరిపై వేటు

**బెజ్జూర్, జనవరి 27, ప్రభాతవార్త:**


వివరాలు వెల్లడిస్తున్న డిఆర్డిఓ దత్తారావు

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల్లో నిరక్ష్యం చోటు చేసుకున్నట్లు డిఆర్డిఓ దత్తారావు మంగళవారం తెలిపారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం 2024-25 సంవత్సరంలో జరిగిన ఉపాధి హామీ పనులపై 14వ విడత సామాజికతానికి ప్రజావేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని 22 గ్రామపంచాయతీల్లో 828 పనులకు ఏడు కోట్ల 25 లక్షల పనులపై సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించినట్లు తెలిపారు. కుష్ణపల్లి టెక్నికల్ అసిస్టెంట్ రవీందర్ మొక్కల పెంపకంలో నిరక్ష్యం, పనులు చేయకుండానే కూలీలకు డబ్బులు పేమెంట్ చేయడంతో అతని నుండి మూడు లక్షల రూపాయలు రికవరీ చేసి అతన్ని సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపారు. బారెగూడ గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ నారాయణ 13 మంది కూలీలకు పనులు చేయకుండానే కూలీ డబ్బులు చెల్లించారని, గ్రామస్తులు అతన్ని తొలగించాలని డిమాండ్ చేయడంతో అతనిపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని తెలిపారు. మండలంలో చేపట్టిన ప్రజా వేదికలో మొత్తం రూ. 6,45,211/రికవరీ చేసి రూ. 62 వేలు పెనాల్టీ విధించినట్లు తెలిపారు. ఉపాధి హామీ పథకం పనుల్లో అవినీతి అక్రమాలను సహించేది లేదని ప్రతి ఒక్కరూ నిజాయితీతో తమ విధులను సక్రమంగా నిర్వర్తించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆబోడ్స్ మెన్ పర్సన్ పివిఎన్ సాయి శ్రీ, ప్రాజెక్టు ఆఫీసర్ ప్రెసిడెంట్ కే, ఆంజనేయులు, ఎంపీడీఓ బిఎస్ ప్రవీణ్ కుమార్, ఏపీఓ రాజన్న, ఎస్ఆర్పి రవి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



సౌండ్ సిస్టమ్ అందజేస్తున్న మలరాజు వేణుగోపాల్ రావు

## దొనబండ ప్రభుత్వ పాఠశాలకు సౌండ్ సిస్టమ్ అందజేత

**హాజీపూర్, జనవరి 27, ప్రభాతవార్త**

దొనబండ ప్రభుత్వ పాఠశాలకు మంగళవారం ఈ పాఠశాల పూర్వ విద్యార్థి అయినా మలరాజు వేణుగోపాల్ రావు 50000 రూపాయల విలువ గల సౌండ్ సిస్టమ్ అందజేశారు. దొనబండ పాఠశాల ఆవరణలో పాఠశాల విద్యార్థుల, ఉపాధ్యాయుల సౌకర్యార్థంసౌండ్ సిస్టమ్ అందజేసినట్లు తెలిపారు. ఈ సౌండ్ సిస్టం ద్వారా పాఠశాల సమావేశాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యార్థుల ప్రతిభ ప్రదర్శనలుమరింత సమర్థవంతంగా నిరహించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో దొనబండ సర్పంచ్ బేతు రమాదేవి, ఉపసర్పంచ్ అనూహ్య, మాజీ సర్పంచ్ జాడి సత్యం, ప్రధానోపాధ్యాయులు కరుణాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


వైద్య శిబిరాన్ని సందర్శించి తగు సూచనలను ఇస్తున్న జిల్లా వైద్యాధికారిని

## వైద్య శిబిరాన్ని సందర్శించిన జిల్లా వైద్యాధికారి

**మంచిర్యాల, జనవరి 27, ప్రభాతవార్త**

జిల్లా కేంద్రంలోని బాలుర పాఠశాల మైదానంలో సమ్మక్క సారలమ్మ జాతరకు వెళ్లే భక్తుల కోసం ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. అనిత సందర్శించారు. మేడారం జాతర భక్తుల కోసం ఆర్టీసీ ఏర్పాటు చేసిన ప్రాంతంలో ఈ వైద్య శిబిరాన్ని 24 గంటల పాటు నిర్వహిస్తున్నామని ఆమె తెలిపారు. దీని కోసం వైద్యులను, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచామని, అత్యవసర మందులు, 108 అంబులెన్స్ సేవలను సిద్ధం చేశామని చెప్పారు. భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, ఆరోగ్య సమస్యలు ఉంటే శిబిరాన్ని సంప్రదించాలని సూచించారు. జాగ్రత్తలు పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, భక్తులందరికీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ తరఫున అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, వైద్య సిబ్బంది, డి.పి.హెచ్.ఎన్. పద్మ తదితరులు పాల్గొన్నారు.

## 13వ వార్డులో కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

**లక్షెట్టిపేట, జనవరి 27, ప్రభాతవార్త**

లక్షెట్టిపేట మున్సిపాలిటీ 13వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బిరుదుల సత్యనారాయణ వార్డు అధ్యక్షుడు సయ్యద్ హాజీ ఆధ్వర్యంలో వార్డులోని ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని బలపరచాలని కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలను, ప్రేమ్ సాగర్ రావు పట్టణంలో చేస్తున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలందరికీ తెలియజేస్తూ గడపగడపకు తిరగడం జరిగింది. ఈ కార్యక్రమంలో సయ్యద్ హఫీజ్, మోహన్, బిలాల్, మధు, శ్రీనివాస్, వెంకట్ స్వామి, సిద్ధిక్, రాకేష్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# పారదర్శకమైన ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండాలి

**- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని**





**నస్పూర్, జనవరి 27, ప్రభాతవార్త**

రాష్ట్రంలో పారదర్శకమైన మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డి. జి. పి. శివధర్ రెడ్డి, ఇతర ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు కలెక్టర్లు, జిల్లా అదనపు కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు, ఎన్నికల విభాగం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలలో ఎన్నికల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయినప్పటి నుండి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉంటుందని, నామినేషన్ ప్రక్రియ, పోలింగ్ కేంద్రాలు, ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రాలు, జోనల్, నోడల్ అధికారులు, పర్యవేక్షణ బృందాలు, పిఓలు, ఎపిఓలు, ఎన్నికల సిబ్బంది నియామకం ప్రతి అంశంలో జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తన నియమాలని ఖచ్చితంగా పాటించాలని, ఎన్నికల నిర్వహణలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలు, నామినేషన్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. ఎన్నికలలో వినియోగించే బ్యాలెట్ బాక్సులు, సామాగ్రి, బ్యాలెట్ ప్రింటింగ్ కు అవసరమైన ఏర్పాట్లు, నామినేషన్ స్వీకరణ కేంద్రంలో ఏర్పాట్లు చేయాలని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేయాలని తెలిపారు. పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగేలా పర్యవేక్షించాలని, స్వేచ్ఛగా, నిర్భయంగా ప్రజలు తమ ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగేందుకు అవసరమైన పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 60 డివిజన్లు, బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలో 34 వార్డులు, చెన్నూర్ మున్సిపల్ పరిధిలో 18 వార్డులు, క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో 22 వార్డులు, లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలో 15 వార్డులకు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికలు నిర్వహించేందుకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా వెబ్ కాస్టింగ్, నోడల్ అధికారులు, జోనల్ అధికారులు, రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు, పిఓలు, ఓపిఓల నియామకం, శిక్షణ, ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని, అధికారుల సమన్వయంతో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## యుఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్ట్ పరీక్ష పోస్టర్ ఆవిష్కరణ

**లక్షెట్టిపేట, జనవరి 27, ప్రభాతవార్త**

భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా 10వ తరగతి విద్యార్థుల కోసం నిర్వహించనున్న టాలెంట్ టెస్ట్ పరీక్ష పోస్టర్‌ను లక్షెట్టిపేట ఎస్ఐ సురేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లక్షెట్టిపేట ఎస్ఐ సురేష్ మాట్లాడుతూ... నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు కేవలం మార్కులకే పరిమితం కాకుండా, తమలోని ప్రతిభ, సృజనాత్మకతను గుర్తించుకోవడం చాలా అవసరం అని అన్నారు. ఈ టాలెంట్ టెస్ట్ విద్యార్థుల్లోని దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసేందుకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఫిబ్రవరి 5 నుంచి 15 వరకు ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, భవిష్యత్ లక్ష్యాలను స్పష్టంగా నిర్ణయించుకునేలా చేస్తాయని అన్నారు. అనంతరం యుఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మిట్టపల్లి తిరుపతి మాట్లాడుతూ. విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను బయటకు తీసుకురావడం, పరీక్షల పట్ల ఉన్న భయాన్ని తొలగించడం, మానసిక ధైర్యాన్ని పెంపొందించడం లక్ష్యంగా ఈ టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 10వ తరగతి విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యుఎస్ఎఫ్ఐ నాయకులు మామిడాల దర్శన్ పాల్గొన్నారు.

## జాతీయస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైన బెల్లంపల్లి సిఓఈ విద్యార్థి

**బెల్లంపల్లి, జనవరి 27, ప్రభాతవార్త**

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల సెంట్రల్ ఆఫ్ ఎక్సెలెన్సీ బెల్లంపల్లిలో ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ బైపిసి చదువుతున్న కందుల శ్రీహర్ష అండర్ 19 ఎస్జీఎఫ్ఐ జాతీయస్థాయి పోటీలకు ఎంపికవటం పట్ల పాఠశాల ప్రిన్సిపాల్ ఆకిడి విజయసాగర్ విద్యార్థికి అభినందన శుభాకాంక్షలు తెలిపారు. ఈనెల 9, 10, 11, తేదీలలో టిజిఆర్ఎస్ బెల్లంపల్లిలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో ఉమ్మడి అదిలాబాద్ జిల్లా జట్టు నుంచి ఉత్తమ ప్రదర్శన కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు, అండర్ 19 ఉమ్మడి అదిలాబాద్ కార్యదర్శి బి.బాబురావు తెలిపారు. జాతీయ స్థాయి పోటీలు మహారాష్ట్రలోని నాగపూర్‌లో ఈ నెల 28 నుంచి ఫిబ్రవరి రెండు వరకు జరుగుతాయని తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ జాతీయస్థాయిలో రాణించలని క్రీడలతో మంచి భవిష్యత్తు, క్రమశిక్షణతో మెలుగుతారని గెలుపోవటములను సమానంగా తీసుకోవాలని తెలియజేశారు. మంచిర్యాల డిఐఈఓ అంజయ్య, డిసిఓ రమా కళ్యాణి విద్యార్థికి అభినందనలు తెలియజేశారు. ఈ వైస్ ప్రిన్సిపాల్ తన్నీరు గోపి, దశరథం కమలాకర్, తిరుపతి, లక్ష్మ్మణ్, హెల్త్ సూపర్వైజర్ శ్రీలత, హారిక శశి కుమార్ విద్యార్థికి అభినందనలు తెలుపుతూ ఆల్ ది బెస్ట్ పలికారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు అల్లూరి వామన్, ముచ్చ కుర్తి రాజశేఖర్ విద్యార్థికి పుష్పగుచ్ఛమించి అభినందించారు బెస్ట్ ఆఫ్ లక్ చెప్పారు.



# కౌంటింగ్ కేంద్రంలో పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయాలి

### - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్

**లక్షెట్టిపేట, జనవరి 27, ప్రభాతవార్త**

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కౌంటింగ్ కేంద్రంలో పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలోని పాత మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్, నామినేషన్, డిస్ట్రిబ్యూషన్, కౌంటింగ్ కేంద్రాలను లక్షెట్టిపేట మున్సిపల్ కమిషనర్ విజయ్ కుమార్, మండల తహసిల్దార్ దిలీప్ కుమార్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ... మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కౌంటింగ్ కేంద్రంలో అవసరమైన పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మున్సిపల్ ఎన్నికలకు అవసరమైన ఏర్పాట్లు చేయడంజరుగుతుందని, నామినేషన్, పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలను ఎన్నికల నిబంధనలకు లోబడి పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. జిల్లాలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి పరిధిలో చేపట్టిన పోస్ట్ మార్టం కేంద్రం నిర్మాణ పనులను తెలంగాణ వైద్య విధాన పరిషత్ అధికారి కోటేశ్వర్ తో కలిసి పరిశీలించి త్వరగా పూర్తిచేసే



విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆసుపత్రిలోని వార్డులు, ల్యాబ్, ఓ.పి., రిజిస్టర్లు, పారిశుద్ధ్య పనుల నిర్వహణ ను పరిశీలించారు. అనారోగ్య సమస్యలతో ఆసుపత్రికి వచ్చే ప్రజలకుమెరుగైన వైద్య సేవలు అందించాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, పారిశుద్ధ్య నిర్వహణ పక్క బందీగా చేపట్టాలని తెలిపారు. ఆసుపత్రిలోని రోగులతో మాట్లాడుతూ వారికి అందిస్తున్న సౌకర్యాలు, ఆహారం, వైద్య సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణాపై పోలీసుల మెరుపు దాడి

### ట్రాక్టర్ స్వాధీనం - డ్రైవర్ అరెస్ట్

**మందమర్రి, ప్రభాతవార్త**




మందమర్రి పట్టణ పరిధిలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న వాహనాలపై పోలీసులు మెరుపు దాడులు నిర్వహించారు. శనివారం ఉదయం గవర్నమెంట్ జూనియర్ కాలేజీ సమీపంలో నిర్వహించిన తనిఖీల్లో భాగంగా, అనుమతి పత్రాలు లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మందమర్రి ఎస్సై జి. నరేష్ ఆదేశాల మేరకు, ఏఎస్ఐ కె. మిలింద్ కుమార్ తన బృందంతో కలిసి పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా, పాలవాగు - సండ్రన్‌పల్లి నుంచి పట్టణం వైపు వస్తున్న ట్రాక్టర్‌ను అనుమానంతో ఆపారు. వాహనాన్ని తనిఖీ చేయగా, ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్లు గుర్తించారు. పోలీసుల అదుపులో ఉన్న డ్రైవర్ గట్టు మారుతి సండ్రన్‌పల్లి నివాసిని విచారించగా, యజమాని కుమారుడు ఎం. రాజు ప్రోద్బలంతో తక్కువ సమయంలో ఎక్కువ లాభం పొందేందుకు అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నట్లు ఒప్పుకున్నట్లు పోలీసులు తెలిపారు. అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు కొనసాగుతాయని, చట్టాన్ని ఉల్లంఘించే వారిపై కేసులు నమోదు చేసి కఠినంగా వ్యవహరిస్తామని పోలీసులు హెచ్చరించారు.

## రేణి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ

**జన్నారం, జనవరి27,ప్రభాతవార్త**

జన్నారం మండలం కలమడుగు ఉన్నత పాఠశాల విద్యార్థులకు రేణి ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు రేణికుంట్ల కవిత, రేణికుంట్ల నవీన్ కుమార్ తమ తల్లి శారదాదేవి జ్ఞాపకార్థం రూ. 1,42,000 విలువైన దుస్తులను 262 మంది విద్యార్థులకు అందజేశారు. కవిత ఇదే పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తుండగా, నవీన్ కుమార్ అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నారు. గతంలో కూడా పాఠశాలకు కంప్యూటర్ ప్రింటర్, సౌండ్ సిస్టమ్ అందజేసినందుకు ప్రధానోపాధ్యాయుడు కట్ట రాజమోళి వారిని అభినందించారు. ఇదే కార్యక్రమంలో ఆశాజ్యోతి ఫౌండేషన్ తరఫున విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీఈఓ యాదయ్య, సర్పంచ్ బొంతల నాగమణి, ఎంఈఓ విజయ్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొని దాతలను ప్రశంసించారు.





## అక్రమంగా మట్టిని తరలించకూడదని గ్రామసభలో తీర్మానం

**హాజీపూర్, జనవరి 27, ప్రభాతవార్త**

మంగళవారం రాపల్లి గ్రామంలో జరిగిన గ్రామసభ లో ప్రభుత్వ భూమి నుండి అక్రమంగా మట్టి ని తరలించకూడదని తీర్మానం చేశారు. రాపల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో గ్రామంలోని ప్రభుత్వ భూమిలో ఉన్న గుట్ట మట్టిని ప్రైవేట్ వ్యక్తులకి ఇండస్ట్రీలకి ఇవ్వకూడదని ఆ మట్టిని రాపల్లి గ్రామ ఇళ్ళకి, గ్రామ అభివృద్ధికి మాత్రమే వాడాలని, పాత రాపల్లిలో ఉన్న చెట్లు నరకడం వలన రాపల్లిలోని ఎస్సీ కాలనిలో ఉన్న నివాస గృహాలలోకి కోతులు వచ్చి ఇబ్బంది చేస్తున్నాయని చెట్లు కొట్టివేయకుండా వృక్ష సంపదని కాపాడాలని, రాపల్లి ఆర్ అండ్ ఆర్ కాలనిలోని చెట్లని కొట్టివేయకూడదని పల్లె ప్రకృతి వనం శుభ్రపరచాలని,తీర్మానం చేసి, తీర్మాన ప్రతులను సర్పంచ్, పంచాయతీ సెక్రటరీలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు మామిడి రమేష్, అనే భాగ్య, రామగిరి సంతోష్, కరీదు శ్రావణ్, అనే స్వాతి,మాజీ సర్పంచ్ అనే మల్లేష్, మాజీ ఉపసర్పంచ్ అబ్దుల్లా, మాజీ వార్డు మెంబర్ గేళ్ళు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలి

### - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్

**హాజీపూర్,జనవరి 27,ప్రభాతవార్త**



జిల్లాలో మున్సిపల్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని హాజీపూర్ మండలం ముల్కల్ల లోని ఐజా ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రం, కౌంటింగ్ కేంద్రాన్ని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జి అన్వేష్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కౌంటింగ్ కేంద్రంలో పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మున్సిపల్ ఎన్నికలకు అవసరమైన ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, నామినేషన్, పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలను ఎన్నికల నిబంధనలకు లోబడి పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. జిల్లాలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు గీతాశ్రమ 43వ వార్షిక మహోత్సవం ప్రారంభం

**సారంగాపూర్, జనవరి 27, ప్రభాతవార్త:**

సారంగాపూర్ మండలంలోని బీరవెల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ విద్యా ప్రకాశ నందగిరి గీతాశ్రమ 43వ వార్షిక మహోత్సవం బుధవారం ప్రారంభమవుతుందని ఆశ్రమ నిర్వాహకులు తెలిపారు. ఈ మహోత్సవం మూడు రోజుల పాటు జరుగుతుందన్నారు. మండలంలోని భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ ఉత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో పాల్గొని ఆధ్యాత్మిక ప్రవచనాలను ఆలపించాలని తెలిపారు.



## నర్సాపూర్(జి) మండల స్థాయి సీఎం కప్ పోటీలు

**నర్సాపూర్(జి), జనవరి 27, ప్రభాతవార్త:**

నర్సాపూర్(జి) మండల కేంద్రంలో ఈ నెల 29 నుంచి మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తారని మండల పరిషత్ అభివృద్ధి అధికారి టి. పుష్పలత, మండల విద్యాధికారి వై. సాయన్న తెలిపారు. మంగళవారం సీఎం కప్ నిర్వహణకు సంబంధించిన సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, చెస్, అథ్లెటిక్స్ విభాగాలకు సంబంధించి క్లస్టర్ స్థాయి నుంచి మండల స్థాయికి ఎంపికైన క్రీడాకారులు ఉదయం తొమ్మిది గంటలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రిపోర్ట్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ఎల్. తిరుపతిరెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ దర్శన దేవేందర్ పాల్గొన్నారు.




## బైకుపై గిరిజన గ్రామాల్లో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సుడిగాలి పర్యటనలు

**నేరడిగొండ, జనవరి, ప్రభాతవార్త:**

నేరడిగొండ మండలంలోని మారుమూల గిరిజన గ్రామాలు దాంశ్య తాండ, సుర్ధాపూర్, రెంగన్ వాడిలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మంగళవారం బైకుపై సుడిగాలి పర్యటనలు చేశారు. గ్రామాలకు చేరుకున్న ఎమ్మెల్యేకు గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ తమ గ్రామ చరిత్రలో తొలిసారిగా ఎమ్మెల్యే పర్యటించడం ఆనందంగా ఉందన్నారు. సమస్యల పరిష్కారం కోసం సుడిగాలి పర్యటనగా వచ్చి ధైర్యం చెప్పినందుకు మీకు రుణపడి ఉంటామని తెలిపారు. ఇలాంటి పర్యటన తమకు భరోసా కల్పించిందన్నారు. రెంగన్ వాడి గ్రామంలో నూతనంగా నిర్మించిన బోరును ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా కనీస రోడ్డు సౌకర్యాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న గ్రామాలను ఆకస్మికంగా పర్యటించి పరిస్థితిని పరిశీలించాలనే ఉద్దేశంతో బైకుపై పర్యటనలు ప్రారంభించానన్నారు. రోడ్లు లేని గ్రామాలకు రోడ్లు వేస్తానని, అదే తన ప్రథమ లక్ష ్యమన్నారు. పర్యటించిన ప్రతి గ్రామ సమస్యలను విన్నానని, ప్రజల పక్షాన తాను ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హత్యాయత్నం కేసులో నిందితునికి మూడేళ్ల కఠిన శిక్ష

**మందమర్రి, జనవరి 28, ప్రభాతవార్త**

మందమర్రిలో 2018లో జరిగిన హత్యాయత్నం కేసులో నిందితుడికి కోర్టు మూడేళ్ల కఠిన కారాగార శిక్ష, రూ. 2,000 జరిమానా విధించింది. కేసు వివరాలు: మందమర్రి పట్టణం పెట్రోల్ బంక్ సమీపంలో నివసించే కోహినూరు దక్షిణామూర్తి, ఆర్థిక లావాదేవీల వివాదంలో దసుకుంట్ల కుమారస్వామిపై కత్తితో దాడి చేశాడు. ఈ ఘటనపై అప్పటి ఎస్సై సతీష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నేరం రుజువు కావడంతో మంచిర్యాల సీనియర్ సివిల్ జడ్జి ఏ. నిర్మల తీర్పు వెలువరించారు. ప్రాసిక్యూషన్ తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ నంది రవీందర్ వాదనలు వినిపించారు. నిందితుడికి శిక్ష పడటంలో కీలక పాత్ర పోషించిన సీఐ రమేష్, ఎస్సై నరేష్, కోర్ట్ కానిస్టేబుల్ సురేందర్, లైజన్ ఆఫీసర్ వెంకటేశ్వర్లును డీసీపీ భాస్కర్, ఏసీపీ రవికుమార్ అభినందించారు.



పనులను పరిశీలిస్తున్న ఎంపీడీవో

## విబిజిరామ్‌జి పనులను పరిశీలించిన ఎంపీడీవో

**సిరికొండ, జనవరి 27, ప్రభాతవార్త:**

సిరికొండ మండలం కన్నాపూర్ గ్రామపంచాయతీలో జరుగుతున్న వికసిత్ భారత్ – గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవిక మిషన్ గ్రామీణ్ (విబిజిరామ్‌జి) పనులను ఎంపీడీవో రాయిస్ ఉల్లా మంగళవారం పరిశీలించారు. ముందుగా ఆయన ఉపాధి కూలీల మాస్టర్ షీట్‌ను తనిఖీ చేశారు. ప్రభుత్వ కొలతల ప్రకారం ఉపాధి కూలీలు పనిచేసి గిట్టుబాటు వేతనాన్ని పొందాలని కోరారు. ఉపాధి కూలీలకు పని చేసిన చోట మంచినీరు తదితర సౌకర్యాలను కల్పించాలని ఫీల్డ్ అసిస్టెంట్ జాదవ్ ఆనంద్‌రావ్‌కు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సిడాం బాలాదేవి చంద్రకాంత్, మాజీ సర్పంచ్ కుమరం రఘురాం పాల్గొన్నారు.



## క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**నేరడిగొండ, జనవరి 27, ప్రభాతవార్త:**

నేరడిగొండ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే నివాసంలో వార్త దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సురేందర్, శ్రీనివాస్, సభ్యులు కార్తీక్, లింగన్న, అరవింద్ పాల్గొన్నారు.




అవగాహన కల్పిస్తున్న ఏవో రామకృష్ణ

## రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

### - ఏవో రామకృష్ణ

**దహెగాం, జనవరి 27,ప్రభాతవార్త :**

రైతులందరు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని దహెగాం మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ అన్నారు. మంగళవారం నాడు దహెగాం మండలంలోని గిరవెల్లి, కుంచవెల్లి రైతు వేదికలో ఫార్మర్ రిజిస్ట్రేషన్, సబ్సిడీ యంత్ర పరికరాల గురించి అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవడం వలన ప్రభుత్వం నుండి ఎలాంటి సబ్సిడీ యంత్ర పరికరాలు పొందాలన్న ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి అని తెలిపారు.సబ్సిడీ పైన ప్రభుత్వం అందించే యంత్ర పరికరాలను ఉపయోగించి వ్యవసాయ సాగు చేసి అధిక లాభాలు పొందాలని, రైతులు అధిక ఎరువుల వినియోగం తగ్గించాలని సేంద్రియ ఎరువుల వినియోగం పై మొగ్గు చూపాలని కోరారు. పంట మార్పిడి వలన అధిక లాభాలు పొందవచ్చు అని తెలిపారు. వ్యవసాయ సాగులో ఎలాంటి సందేహాలు ఉన్న వ్యవసాయ సిబ్బందిని సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈవో సుష్మిత, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సమ్మక్క సారలమ్మ జాతరకు వేళాయే..

- నేటి నుంచి 31 వరకు తల్లుల దర్శనం
- కాగజ్‌నగర్ పెద్దవాగు పంప్ హౌజ్ ప్రాంతంలో జాతర
- వేలాదిగా తరలిరానున్న భక్తులు
- ఏర్పాటు చేసిన జాతర నిర్వహణ కమిటి



జాతర ఏర్పాట్లను పరిశీలిస్తున్న రూరల్ ఎస్ఐ సందీప్‌కుమార్, నిర్వహణ కమిటి సభ్యులు



ఊరేగింపుగా వెళ్తున్న దృశ్యం

**కాగజ్‌నగర్ రూరల్, జనవరి 27, ప్రభాతవార్త**

కాగజ్‌నగర్ మంలంలోని గాంధారి మైసమ్మ గుడి, మున్సిపాలిటి పంప్ హౌజ్ పెద్దవాగు సమీపంలో సమ్మక్క సారలమ్మ జాతరకు నిర్వహణ కమిటి ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు. ఈనెల 28 బుధవారం నుంచి 31 వరకు నిర్వహించనున్న జాతరకు చుట్టు పక్కల ప్రాంతాల నుండి కుటుంబ సమేతంగా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి సమ్మక్క సారలమ్మను దర్శించుకోనున్నారు. ఎత్తుబంగారం, చీర, సారె, పసుపు, కుంకుమలు సమర్పించి మొక్కులు సమర్పిస్తారు. ఇందు కోసం నిర్వాహకులు విస్తృత ఏర్పాట్లు చేశారు. తాగు నీరు, పారిశుధ్యం, క్యూలైన్లు తదితర వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టిసారించారు. గద్దెలకు, ఆలయ ప్రాంగణాలకు రంగులు వేసి, విద్యుత్ దీపాలతో అలంకరించారు. సమ్మక్క సారలమ్మ జాతరను వైభవంగా నిర్వహించనున్నారు. ఈనెల 28 బుధవారం సాయంత్రం 5 గంటలకు సారలమ్మ దేవత, 29 గురువారం సాయంత్రం 6 గంటలకు సమ్మక్క దేవత గద్దెలపైకి వస్తారని, 30న అమ్మవార్లకు మొక్కుబడులు చెల్లించుట, 31న శనివారం సాయంత్రం 4 గంటలకు సమ్మక్క - సారలమ్మ దేవతలు తిరిగి వన ప్రేవేశం జరగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గద్దెలకు రంగులు వేసి అందంగా తీర్చిదిద్దారు. మంగళవారం జాతర ఏర్పాట్లను కాగజ్‌నగర్ రూరల్ సీఐ సందీప్‌కుమార్ పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా జాతర నిర్వహించాలని జాతర నిర్వహణ కమిటి నిర్వాహకులకు తెలిపారు. ఎస్ఐ వెంట అధ్యక్షుడు తుమ్మ రమేష్,ప్రధాన కార్యదర్శి పోలోజు శ్రీనివాస్, కోశాధికారి అవదూత శ్రీనివాస్‌తో పాటు సభ్యులు ఏర్పాట్లను పరిశీలించారు.

### ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు

**- జాతర నిర్వాహణ కమిటీ అధ్యక్షుడు తుమ్మ రమేష్**

జాతర నాలుగు రోజుల పాటు జరుగుతుంది. చుట్టు పక్కల ప్రాంతాల నుండి వేలాదిగా భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి మొక్కులు చెల్లించుకుంటారు. సమ్మక్క సారలమ్మ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేశాం. గద్దెలకు, గ్రిల్స్ పెయింటింగ్ చేయించి మంచి నీటి సౌకర్యం, పారిశుధ్య పనులతో పాటు అన్ని ఏర్పాట్లు చేశాం. రెవెన్యూ, పోలీస్‌శాఖలతో తదితర శాఖల అధికారుల సమన్వయంతో జాతరను ప్రశాంతంగా కొనసాగిస్తాం.

## సమ్మెలో పాల్గొన్న బ్యాంకు ఉద్యోగులు

**మంచిర్యాల, జనవరి 27, ప్రభాతవార్త**

మంచిర్యాల జిల్లా కేంద్రంలో పలు బ్యాంకుల ఉద్యోగులు మంగళవారం సమ్మెలో పాల్గొన్నారు. బ్యాంక్ ఉద్యోగుల చిరకాల, న్యాయమైన డిమాండ్, వారానికి 5 రోజుల పని విధానం అమలు చేయాలని కోరుతూ, యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ యు ఎఫ్ బి యు పిలుపు మేరకు మంగళవారం రోజున దేశవ్యాప్తంగా బ్యాంకు ఉద్యోగులు సమ్మె నిర్వహించారు. ఇందులో భాగంగా మంచిర్యాల ఎస్.బి.ఐ రెడ్డి కాలనీ కాలనీ శాఖ వద్ద ధర్నా చేసి ర్యాలిలో పాల్గొని నిరసనను తెలియజేశారు.మార్చి 2024లో జరిగిన 12వ వేతన సవరణ చర్చల సందర్భంగా, ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ ఐ,బీ,ఏ ఈ డిమాండ్‌ను అంగీకరించి ఒప్పందం చేసుకున్నప్పటికీ, ఇప్పటి వరకు ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోకపోవడం వల్ల బ్యాంకు ఉద్యోగుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని,ప్రస్తుతం బ్యాంకింగ్ రంగంలో సిబ్బంది కొరత, అధిక పని భారం, లక్ష్యాల ఒత్తిడి, డిజిటలైజేషన్ పేరుతో పెరుగుతున్న బాధ్యతలు ఉద్యోగులపై తీవ్ర మానసిక, శారీరక ఒత్తిడిని కలిగిస్తున్నాయని, ఇలాంటి పరిస్థితుల్లో పని వ్యక్తిగత జీవన సమతుల్యత కల్పించాల్సిన అవసరం అత్యవసరంగా మారిందని, ఇప్పటికే ఆర్.బి.ఐ, ఎస్.ఈ.బి, ఎల్.ఐ.సి నాబార్డ్ ఐ.ఆర్.డి.ఏ తదితర ఆర్థిక సంస్థల్లో వారానికి 5 రోజుల పని విధానం అమలులో ఉండగా, బ్యాంకు ఉద్యోగులకు మాత్రం దీనిని అమలు చేయకపోవడం అన్యాయమని యుఎఫ్‌బియు నాయకులు స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో, 5 రోజుల పని విధానం తక్షణమే అమలు చేయాలని, ఐబీఏతో కుదిరిన ఒప్పందాలను గౌరవించి అమలు చేయాలని, బ్యాంకు ఉద్యోగుల పని భారం తగ్గించాలని,అనే డిమాండ్లతో సమ్మెలో తెలిపారు. ప్రజలు, ఖాతాదారులు ఈ ఉద్యమానికి సహకరించి, బ్యాంకు ఉద్యోగుల న్యాయమైన పోరాటానికి మద్దతు ఇవ్వాలని యుఎఫ్‌బియు తరపున విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.బి.ఐ.ఎస్ యు.హెచ్.సి మంచిర్యాల రీజియన్ సెక్రెటరీ కొక్కుల శ్రీనివాస్ మంచిర్యాల ఎల్డీఎం తిరుపతి, ఏఐబిఓసి ఆర్ఎస్ వెంకటేష్, ఎస్బిఐఎస్యుహెచ్సి నుండి ఏ. అశోక్, బి. సత్యనారాయణ, ఏఐబిఈఏ నుండి వసంత కుమార్, విష్ణు, ఇతర బ్యాంకు అధికారులు ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## ఘనంగా ఎలక్ట్రీషన్ దినోత్సవం

**మంద్భమర్రి, జనవరి27, ప్రభాతవార్త**

మందమరి పట్టణంలో మంగళవారం ఎలక్ట్రిషన్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మందమర్రి ప్రైవేట్ ఎలక్ట్రిషన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా ఎలక్ట్రిషన్ దినోత్సవాన్ని జరుపుకున్నారు. ప్రపంచానికి చీకటి నుంచి వెలుగులోకి తీసుకువచ్చిన ప్రముఖ శాస్త్రవేత్త థామస్ అల్వా ఎడిసన్ ప్రపంచంలో మొట్టమొదటి కరెంటు బల్బు ఆవిష్కరించిన రోజునే ఎలక్ట్రిషియన్ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని ప్రైవేట్ ఎలక్ట్రిషన్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు అన్నారు. మందమర్రి ప్రైవేట్ ఎలక్ట్రిషన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో థామస్ అల్వా ఎడిషన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్బంగా ఎలక్ట్రిషన్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆధునిక పరిజ్ఞానంతో విద్యుత్ రంగంలో అనూహ్యమైన మార్పులతో మనిషి జీవన విధానం నేడు ఎల్ డి దీప కాంతులతో వెలిగిపోతున్నదని, అయితే దాదాపు 150 సంవత్సరాల క్రితం పరిస్థితిని విశ్లేషిస్తే, నాడు మనిషి సూర్యుని వెలుగు మీదనే ఆధారపడి తన జీవితాన్ని కొనసాగించేవారని, సహజ వనరులతో కొవ్వత్తులు, బుడ్డి దీపాలు ఉన్ననూ అవి కేవలం సంపన్నుల వరప్రసాదాలుగా ఉండేవని, నేటి ఆధునిక జీవన విధానంలో సామాన్యునికి కూడా విశేష భోగ వసతులు అందుబాటులో ఉన్నాయని, అందుకు కారణం తమ మెదడులోని ఆలోచనలకు పదునుపెట్టి సరికొత్త విధానాలను, సాంకేతిక వసతులను, పరికరాలను కనుగొన్న ఎందరో శాస్త్రవేత్తలు, ఆ కోవలోనే పయనిస్తూ తన పరిశోధనల ద్వారా విద్యుత్ రంగంలో ఎన్నో విప్లవాత్మక మార్పులకు అంకురార్పణ చేసి, నేడు మనం అనుభవిస్తున్న అన్ని రకాల ఆధునిక పరిజ్ఞానానికి మూలపురుషుడు అయిన థామస్ ఆల్వా ఎడిసన్ నేటి మన ఆదర్శమూర్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రిషన్ కమిటీ అధ్యక్షుడు అజీజుర్ రెహమాన్, కార్యదర్శి పిల్లి మల్లేష్, ప్రచార కార్యదర్శి మల్లేష్, ఉపాధ్యక్షులు ఎండి రబ్బాని,పిట్టల కుమార్, కోశాధికారి జి శేఖర్, కమిటీ సభ్యులు జి జగదీష్, డి రాజేష్, ఎ సాగర్ లు పాల్గొన్నారు.

# సంపూర్ణత అభియాన్‌లో కార్యాచరణ రూపొందించాలి

**- జిల్లా కలెక్టర్ కె హరిత**

**తిర్యాని, జనవరి 27, ప్రభాతవార్త :**

సంపూర్ణత అభియాన్-2.0లో భాగంగా ఆకాంక్షిత తిర్యాని బ్లాక్‌లో, జిల్లా బ్లాక్ లోని అంశాల పై అధికారులు కార్యాచరణ రూపొందించాలని జిల్లా కలెక్టర్ కే. హరిత అన్నారు. తిర్యాని మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం సమావేశం మందిరంలో మంగళవారం సంపూర్ణత అభియాన్ 2.0 లో భాగంగా అకాంక్షిత తిర్యాని బ్లాక్ జిల్లా బ్లాక్ కార్యక్రమం తెలంగాణ జీవనోపాదుల కార్యక్రమాల్లో భాగంగా ఏర్పాటు చేసిన జిల్లా అధికారులు మండల అధికారులతో సమీక్ష సమావేశానికి జిల్లా కలెక్టర్ కె హరిత అదనపు కలెక్టర్ దీపక్ తివారి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నీతి ఆయోగ్ లో భాగంగా సంపూర్ణత అభియాన్-2.0 కార్యక్రమంలో తిర్యాని బ్లాక్‌లో విద్య, వైద్యం, వ్యవసాయం, గ్రామీణ ప్రాంతాలలో ఇంటర్నెట్ సదుపాయం గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో చేపట్టాల్సిన అంశాలపై స్పష్టమైన కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు, తాగునీటి, మరుగు దొడ్లు, ప్రహరి నిర్మాణాలు, విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించడంతో పాటు బాలికల కోసం ప్రత్యేక మరుగు దొడ్ల నిర్మాణంలో పురోగతి సాధించాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో వైద్య సేవలు మరింత చేరువయ్యేలా చర్యలు తీసుకోవాలని, గర్భిణీలు, బాలింతలు, చిన్న పిల్లలకు సక్రమంగా పోషకాహారం అందేలా అధికారులు కృషి చేయాలని తెలిపారు. తెలంగాణ సమ్మిళిత జీవనోపాదుల కార్యక్రమం క్రింద ఆధార్ కార్డు, పెన్షన్, రేషన్ కార్డు, ఆరోగ్యశ్రీ, బ్యాంక్ ఖాతా, పక్కా గృహాలు, తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లు లేని నిరుపేదలను గుర్తించి వారికి మౌలిక వసతులు కల్పించే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని, పనుల పురోగతిపై నిరంతర పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు ఈ సమావేశంలో గిరిజన సంక్షేమ శాఖ అధికారి రమాదేవి, పశు సంవర్ధక శాఖ అధికారి సురేష్ విద్య, వైద్య, వ్యవసాయ, మహిళా శిశు సంక్షేమ, ఇంజనీరింగ్ శాఖల అధికారులు,ఎంపీడీవో మల్లేష్, తహసీల్దార్ శ్రీనివాస్‌తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ హరిత





ఎస్ ఐ విజయ్‌ని సన్మానిస్తున్న బి ఆర్ ఎస్ నాయకులు

## నూతన ఎస్ఐకి శాలువాలతో సన్మానం

**ఉట్నూర్, జనవరి 27,ప్రభాతవార్త :**

ఉట్నూర్ మండలానికి ఎస్ ఐ గా నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన గుంపుల విజయ్ ని పోలీస్టేషన్ కార్యాలయంలో బి ఆర్ ఎస్ వి జిల్లా అధ్యక్షులు ధరణి రాజేష్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ ఐ గుంపుల విజయ్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు అందరూ సహకరించాలని కోరారు. ఉట్నూర్ మండల ప్రజలకు పోలీసు శాఖ నుండి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అందుబాటులో ఉండి మంచి సేవలు అందిస్తామని తెలిపారు.మీ తరుపున కూడా పోలీసు శాఖకు పూర్తి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వర్డ్ మెంబర్ కుర్సెంగా భూమన్న క్రాంతి కుమార్ పొన్నం సాయి కుమార్ బొడ్డు నరేష్ కిరణ్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.



క్రీడాలను ప్రారంభిస్తున్న ఎంపిడిఒ సర్పంచ్

## గ్రామీణ క్రీడా ప్రతిభకు వేదిక సీఎం కప్

**పెంచికల్ పేట్, జనవరి 27, ప్రభాతవార్త**

తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న సీఎం కప్ మండల స్థాయి క్రీడలను మంగళవారం ఎంపిడిఓ ఆల్బర్ట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీయడమే సీఎం కప్ లక్ష్యమని తెలిపారు. గ్రామ స్థాయి నుంచే ప్రతిభవంతులైన క్రీడాకారులను గుర్తించి ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు ఈ పోటీలు దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రమేష్ బాబు, మండల పంచాయతీ అధికారి మహేందర్, ఎల్కపల్లి సర్పంచ్ రాంచంధర్, ఎల్లూరు ఆశ్రమ పాఠశాల హెచ్ఎం గోపాల్, పెంచికల్ పేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం విజయనిర్మల, పీఈటీలు నాగరాణి, రవీందర్, అబ్దుల్, పంచాయతీ కార్యదర్శులు ఉపాధ్యాయులు, యువకులు, వివిధ గ్రామాల క్రీడాకారులు పాల్గొన్నారు.

## నామినేషన్ సెంటర్ల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్త్ ఏర్పాటు

**ఆసిఫాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:**

ఈ నెల 28 నుండి ప్రారంభమయ్యే మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల సందర్భంగానామినేషన్ సెంటర్ల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ నితికా పంత్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ ఎన్నికల నామినేషన్ కేంద్రాన్ని ఆసిఫాబాద్ మున్సిపల్ కమిషనర్ గజానంద్, ఎస్హెచ్ఓ బాలాజీ వరప్రసాద్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నామినేషన్ కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు సమగ్రంగా ఉన్నాయని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కేంద్రాల వద్ద ఉన్న పోలీసులు ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా 100 మీటర్ల పరిధి నియమాలను పాటించాలని, అనుమతి లేకుండా ఎవరిని అనుమతించరాదని సూచించారు. అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఖచ్చితంగా పాటించాలని స్పష్టంగా తెలిపారు.



## శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్ నుంచి నీటి విడుదల

**హాజీపూర్, జనవరి 27, ప్రభాతవార్త**

మంచిర్యాల నియోజకవర్గాల పరిధిలో ఉన్న సమ్మక్క-సారలమ్మ గద్దెల దర్శనానికి విచ్చేసే భక్తుల పుణ్యస్నానాల నిమిత్తం, మంగళవారం రోజున శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్ ఒక్క గేటును ఎత్తి, సుమారు 1000 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఈ సందర్భంగా నది పరివాహక ప్రాంతం (దిగువ ప్రవాహ ప్రాంతం) లో పుణ్యస్నానాలు చేయుటకు వెళ్లే భక్తులు, చేపలు పట్టుటకు వెళ్లువారు, పశువులు, గొర్రెలను మేపుటకు వెళ్లువారు, గొర్రెకాపరులు, రైతులు లోతైన ప్రమాదకర ప్రవాహ ప్రాంతాలలోకి ప్రవేశించకుండా అత్యంత అప్రమత్తత పాటించాలని అధికారులు తెలియజేశారు.





## 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో వికసిత్ భారత్ సందేశాన్ని బలంగా వినిపించిన స్లేట్ హై స్కూల్

**జన్నారం, జనవరి 27, ప్రభాతవార్త**

వికసిత్ భారత్ కలను సాకారం చేసుకునే దిశగా ప్రజల్లో, తల్లిదండ్రుల్లో, విద్యార్థుల్లో అవగాహన కల్పించాలనే లక్ష్యంతో, జన్నారంలోని స్లేట్ హై స్కూల్‌లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో బలంగా వినిపించింది. ఈ వేడుకలకు జన్నారం ఎస్ఐ గొల్లపల్లి అనుష ముఖ్య అతిథిగా హాజరై, జాతీయ విలువలు, క్రమశిక్షణ, చట్టపాలన ప్రాముఖ్యతపై విద్యార్థులకు సందేశం అందించారు. జన్నారం సర్పంచ్ కళావతి గౌరవ అతిథిగా పాల్గొని గ్రామాభివృద్ధిలో యువత పాత్ర ఎంతో అవశ్యకమని ప్రేరణాత్మకంగా మాట్లాడారు. అలాగే ఈడీఏసీ కోఆర్డినేటర్ అభిషాంత్ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరై, విద్య ద్వారా సమాజ మార్పు సాధ్యమని వివరించారు. అనంతరం స్లేట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ డాక్టర్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ, వికసిత్ భారత్ సాకారం కావాలంటే యువతను సూపర్ పవర్‌గా తీర్చిదిద్దాలి. అలాంటి యువతను తయారు చేయడం విద్యాసంస్థల బాధ్యత. ప్రతి పౌరుడు నేడు చేస్తున్న పనికి కొద్దిగా ఎక్కువ చేసి, బాధ్యతతో వ్యవహరిస్తేనే దేశాభివృద్ధిలో నిజమైన భాగస్వామ్యం సాధ్యమవుతుంది" అని అన్నారు. వికసిత్ భారత్ లక్ష్యాలను ప్రతిబింబించే విద్యార్థుల ప్రదర్శనలు, సందేశాత్మక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకొని, వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమం దేశ నిర్మాణంలో విద్య పాత్రను మరింత బలంగా గుర్తు చేస్తూ, సమాజం మొత్తం కలిసి వికసిత్ భారత్ లక్ష్య సాధనకు ముందుకు సాగాల్సిన అవసరాన్ని స్పష్టంగా చాటింది.



ఎమ్మెల్యే కోవ లక్ష్మికి వినతిపత్రం ఇస్తున్న గ్రామస్తులు

## వంతెన నిర్మాణ పనులను పునఃప్రారంభించాలి

**ఆసిఫాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:**

వంతెన నిర్మాణ పనులను పునఃప్రారంభించాలని గ్రామస్తులు ఎమ్మెల్యే కోవ లక్ష్మిని కోరారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే నివాసంలో వంతెన నిర్మాణ పనులను పునఃప్రారంభించాలని కోరుతూ గ్రామస్తులు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ఆసిఫాబాద్ మండలంలోని మోతుగూడ గ్రామానికి వెళ్లే దారిలో గతంలో నిలిచిపోయిన వంతెన నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించి గ్రామస్తుల రవాణా కష్టాలను తీర్చాలన్నారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు.వినతి పత్రం సమర్పించిన వారిలో గ్రామస్తులు వినోద్, శ్రీధర్, తిరుపతి, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టీబీజీకేఎస్ ఆవిర్భావ దినోత్సవం

**తాండూర్, జనవరి 27, ప్రభాతవార్త :**

తాండూర్ మండలంలోని గోలేటి వర్క్ షాప్, స్టోర్స్ లలో మంగళవారం టీబీజీకేఎస్ ఆవిర్భవ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం డిప్యూటీ జనరల్ సెక్రటరీ సిరిశెట్టి సత్యనారాయణ జెండా ఆవిష్కరించారు.కార్యక్రమంలో సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ మంగీలాల్, పిట్ సెక్రటరీ వర్క్ షాప్ గాజువేణి శ్రీనివాస్, స్టోర్ పిట్ సెక్రటరీ గణపతి, రమేష్, లక్ష్మీనారాయణ, రసూల్, వెంకటేశ్వర్లు, వైకుంఠం, చిలుకు భాయి, పద్మ, మంజుల,వెంకటస్వామి, కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.



టీబీజీకేస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్న నాయకులు



మాట్లాడుతున్న డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్

## సొసైటి సేవలు సద్వినియోగం చేసుకోవాలి

### - డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్

**కాగజ్‌నగర్ రూరల్, జనవరి 27, ప్రభాతవార్త :**

కొత్తపల్లి వెంకట లక్ష్మీ – చంద్రయ్య మెమోరియల్ సర్విస్ సొసైటీ సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వ్యవస్థాపకులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ డాక్టర్ కొత్తపల్లి అనిత అన్నారు. మంగళవారం నిర్వహించిన ఉచితం కంటి పరీక్షలకు 29 మంది హాజరు కాగా వారిలో 16 మందికి శస్త్రచికిత్స అవసరమని వారు అన్నారు. ఈ సందర్భంగా డా. కొత్తపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ కంటి పరీక్షలకు వచ్చిన వృద్దులను అధైర్య పడవద్దని లయన్స్ క్లబ్ ఆఫ్ బెల్లంపల్లి వారి సహకారంతో ఉచితంగా ఆపరేషన్ లు చేపిస్తామని. ఈ ఉచిత కంటి శిబిరం ప్రతి మంగళవారం నిర్వహిస్తామని ఈ అవకాశాన్ని ప్రజాలందురు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆప్తమలజిస్ట్ శ్రీనాథ్, ఐ క్యాంప్ ఇన్చార్జి గోపి, తదితరులు పాల్గొన్నారు.



తిర్యాని జెడ్పి పాఠశాలలో రికార్డులను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

## వార్షిక పరీక్షలకు ప్రణాళిక ప్రకారం సన్నద్ధం కావాలి

### - జిల్లా అదనపు కలెక్టర్, జిల్లా ఇంఛార్జి విద్యాధికారి దీపక్ తివారి

**తిర్యాని, జనవరి 27, ప్రభాతవార్త:**

పదవ తరగతి వార్షిక పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులు ప్రణాళికా ప్రకారం సన్నద్ధం కావాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా ఇన్చార్జి విద్యాధికారి దీపక్ తివారి అన్నారు. మంగళవారం తిర్యాని మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు పట్టికలు, తరగతి గదులు, మధ్యాహ్న భోజనం నాణ్యత, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షలకు సన్నద్ధం కావాలని, ఉత్తమ ఫలితాల సాధన దిశగా ఏకాగ్రతతో చదవాలని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, సబ్జెక్టులలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. వార్షిక పరీక్షల కొరకు ప్రతి సబ్జెక్టునకు సరైన ప్రణాళిక రూపొందించి చదువుకోవాలని, వార్షిక పరీక్షలలో అత్యుత్తమ ప్రతిభ కనబరచాలని తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాల ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న అదనపు తరగతి గదుల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి పనులు వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కె అంజయ్య, ఉపాద్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి పరిరక్షణలో విద్యార్థుల పాత్ర ఎంతో కీలకం

### - ప్లానెటరీ సొసైటి ఆఫ్ ఇండియా డైరెక్టర్ ఎన్. రఘునందన్ - సౌర కుటుంబం నుంచి అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం వరకు విద్యార్థులకు అవగాహన



విద్యార్థులతో వివరిస్తున్న ప్లానెటరీ సొసైటి ఆఫ్ ఇండియా డైరెక్టర్ ఎన్. రఘునందన్




అవగాహన కల్పిస్తున్న ప్లానెటరీ సొసైటి ఆఫ్ ఇండియా డైరెక్టర్ ఎన్. రఘునందన్

**కాగజ్‌నగర్ రూరల్, ప్రభాతవార్త :**

ప్రకృతి పరిరక్షణలో విద్యార్థుల పాత్ర ఎంతో కీలకమని ప్లానెటరీ సొసైటి ఆఫ్ ఇండియా డైరెక్టర్ ఎన్. రఘునందన్ అన్నారు. మంగళవారం జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల వేంపల్లిలో నేషనల్ గ్రీన్ కార్ప్స్ (ఎన్‌జీసీ) ఆధ్వర్యంలో ఎన్‌జీసీ జిల్లా కోఆర్డినేటర్ అధికారి కటుకం మధూకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయుల మార్గదర్శకత్వంలో భూమి గ్రహం, ఖగోళ శాస్త్రం, అంతరిక్ష విజ్ఞాన శాస్త్రంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్లానెటరీ సొసైటీ ఆఫ్ ఇండియా డైరెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని సౌర కుటుంబం నుంచి అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం వరకు, భూమి గ్రహం మహిమలు, సూర్య పరిశీలనతో సౌర కుటుంబంలో భూమి గ్రహానికి ఉన్న ప్రాధాన్యతపై, భూమి హాబిటబుల్ జోన్లో ఉన్న ప్రత్యేక స్థానం వల్లే జీవం సాధ్యమైందని, సౌర కుటుంబాన్ని పరిచయం చేస్తూ భూమిని ఇతర గ్రహాలతో పోల్చి, మెర్క్యూరీ కంటే కూడా ఎక్కువ వేడిగా ఉండే వీనస్ గ్రహంపై ఉన్న తీవ్రమైన పరిస్థితులను వివరించారు. మనుషుల నిరక్ష్య చర్యల వల్ల భూమి కూడా అలాంటి ప్రమాదకర పరిస్థితుల వైపు వెళ్లే అవకాశం ఉందని హెచ్చరించారు. భూమి గ్రహాన్ని రక్షించుకోవాల్సిన అవసరాన్ని తెలియజేస్తూ, ప్రకృతి పరిరక్షణలో విద్యార్థుల పాత్ర ఎంతో కీలకమని పిలుపునిచ్చారు. ప్రత్యేక ఆకర్షణగా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)లో భారతీయ వ్యోమగామి నిర్వహించిన టార్డిగ్రేడ్ ప్రయోగం గురించి వివరించారు. గ్రామాలలోని చెరువుల దగ్గర కనిపించే ఈ సూక్ష్మ జీవి అత్యధిక, అత్యల్ప ఉష్ణోగ్రతలను కూడా తట్టుకుని జీవించగలగడం తెలుసుకున్న విద్యార్థులు ఎంతో ఆశ్చర్యానికి గురయ్యారు. ఈ అంశం విద్యార్థుల్లో అపారమైన ఆసక్తి, ఉత్సాహాన్ని రేకెత్తించింది. అదే విధంగా ఖగోళ శాస్త్రం, అంతరిక్ష సాంకేతిక విజ్ఞానానికి సంబంధించిన అనేక అంశాలను వివరించి, విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని ,అంతరిక్ష పరిశోధనల పట్ల ఆసక్తిని పెంపొందించారు. ఆమదింపు చేసిన సోలార్ ఫిల్టర్ సహాయంతో సూర్యుడిని ప్రత్యక్షంగా పరిశీలించారు. విద్యార్థులు ఉపాధ్యాయులు సురక్షితంగా సూర్య పరిశీలన చేశారు. చివరగా పర్యావరణ బాధ్యత, శాస్త్రీయ ఆసక్తి, భవిష్యత్ తరాల కోసం భూమి గ్రహాన్ని సంరక్షించుకోవాల్సిన అవసరంపై విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఎర్రా సత్యనారాయణ, గ్రీన్ టీచర్ ప్రకాశ్, ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ, ఓంప్రకాశ్, శ్యాంసుందర్, మాధవి, శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

**హాజీపూర్, జనవరి 27, ప్రభాతవార్త**

మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో దేవ్ జిత్ కుమార్ అనే వ్యక్తి మృతి చెందినట్లు హాజీపూర్ ఎస్ఐ కిరణ్ కుమార్ తెలిపారు. మంగళవారం ఉదయం 6గంటల సమయంలో దేవ్ జీత్ కుమార్ (26) తండ్రి. త్రిబువెన్ రాయ్ ఖుస్పూర్ గ్రామం, దౌలత్ పూర్ తాలూకా, పాట్నా, బిహార్, కెసిరెడ్డి రాంరెడ్డి, సింగం అరవింద్ లు టీజీ 22టీ 0250 నెంబర్ గల ఎలక్ట్రిక్ ఆటో ట్రాలిలో పాలు తీసుకొని అంతర్‌గాం నుండి మంచిర్యాలకు వస్తుండగా మార్గ మధ్యలో మంచిర్యాల వైపు నుండి లక్సెట్టిపేట వైపుకు వెళుతున్న టీజీ 08డబుల్యూ 0028 నెంబర్ గల అశోక్ లేలాండ్ గూడ్స్ క్యారియర్ వాహనం దానిని నడిపే డ్రైవరు అతివేగంగా అజాగ్రత్తగా నిర్లక్ష్యంగా నడుపుకుంటూ వచ్చి, ఆటో ట్రాలి కి టక్కరివ్వగ ఆటో లో ఉన్న దేవ్ జీత్ కుమార్ కు తీవ్ర గాయాలు అయి అక్కడికక్కడే చనిపోయినాడు. కెసిరెడ్డి రాంరెడ్డికి తీవ్ర గాయాలు అయినాయి. సింగం అరవింద్‌కి స్వల్ప గాయాలు అయినాయి. వెంటనే కెసిరెడ్డి రాంరెడ్డిని చికిత్స నిమిత్తం మంచిర్యాల ప్రభుత్వ హాస్పిటల్‌కి తీసుకొని వెళ్ళినారు. దేవ్ జీత్ కుమార్ మృతదేహాన్ని మంచిర్యాల ప్రభుత్వ హాస్పిటల్ మార్చురి గదికి తీసుకొని వెళ్ళినారు. మెరుగైన చికిత్స నిమిత్తం కెసిరెడ్డి రాంరెడ్డిని కరీంనగర్‌లోని వేధ హాస్పిటల్‌కి తరలించారు. మృతునికి వరుసకు తమ్ముడు అయిన సన్నీ తండ్రి వకీల్ రాయ్, అను అతను ధరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కిరణ్ కుమార్ తెలిపారు. మృతునికి ఇద్దరు పిల్లలు సంతానం కలరు.

## 5వ వార్డులో బిజెపి ఇంటింటి ప్రచారం

**లక్షెట్టిపేట, జనవరి 27, ప్రభాతవార్త**



లక్షెట్టిపేట మున్సిపాలిటీ 5వ వార్డులో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి రఘునాథరావు ఆదేశాల మేరకు బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు, వార్డ్ ఇంచార్జ్ తగరపు గంగన్న, పార్టీ అభ్యర్థి కత్తెరపాక నరేష్‌తో కలిసి వార్డులోని ఇంటింటికి బిజెపి పార్టీ అభ్యర్థిని గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... బిజెపి బలపరిచిన అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, వార్డు అభివృద్ధి కొరకై సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి అభ్యర్థి నరేష్, తగరపు గంగన్న, వార్డ్ సభ్యులు సుద్దాల సురేష్, చెన్నై ప్రవీణ్, అక్షయ, అశోక్, నవీన్, శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జాదవ్ అంబాజికి ఉత్తమ సేవా అవార్డు

**ఉట్నూర్, జనవరి 27,ప్రభాతవార్త :**

జిల్లా గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ జాదవ్ అంబాజి ఉత్తమ సేవా అవార్డు అందుకు న్నారు. గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధి, వారి సంక్షేమం కోసం శ్రమిస్తున్న అంబాజి సేవలను అధికారులు గుర్తించారు. సోమవారం జిల్లాకేంద్రంలో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో భాగంగా కలెక్టర్ రాజర్షిషా చేతుల మీదుగా ఉత్తమ అధికారి అవార్డును అందుకున్నారు. ఉత్తమ అధికారి అవార్డుతో మరింత బాధ్యతలు పెరిగాయని జాదవ్ అంబాజి సంతృప్తి వ్యక్తం చేశారు.



## గ్రామీణ విద్యార్థుల భవిష్యత్తుకు ఏవో రామకృష్ణ చేయూత



**పెంచికల్ పేట్, జనవరి 27, ప్రభాతవార్త**

మండలంలోని ఎల్లూరు, ఎల్కపల్లి ప్రభుత్వ పాఠశాలల్లో గురుకుల ప్రవేశ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు అవసరమైన ఎంట్రెన్స్ మెటీరియల్ ను మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులు పోటీ పరీక్షల్లో వెనకబడకూడదనే ఉద్యేశంతో ఈ మెటీరియల్ ను అందిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు క్రమబద్ధమైన ప్రణాళికతో చదివి మంచి ఫలితాలు సాధించాలని, గురుకులాలు విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు మార్గం అని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎల్లూరు సర్పంచ్ చప్పిడి రవీందర్, ఎల్కపల్లి సర్పంచ్ భక్తు రాంచంధర్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# రెండో సాధారణ మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలి



మాట్లాడుతున్న రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముది



పాల్గొన్న జిల్లా కలెక్టర్ నితికా పంత్

**ఆసిఫాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:**

రెండో సాధారణ మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డిజిపి శివధర్ రెడ్డి, ఇతర ఉన్నత అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, కలెక్టర్లు, ఎస్పిలు, అదనపు కలెక్టర్లు, మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ రెండో సాధారణ మున్సిపల్ ఎన్నికల నిర్వహణ కొరకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణ కొరకు అధికారులు, సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించాలని, నామినేషన్ స్వీకరణ కేంద్రాలు, పోలింగ్ కేంద్రాలలో వసతులు, ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రం, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాలలో అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడిన వెంటనే ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు చేయాలని, ఫ్లయింగ్, స్టాటిస్టిక్ సర్వేయలెన్స్ బృందాలను ఏర్పాటు చేసి ఎన్నికల ప్రశాంతంగా జరిగేలా అధికారుల సమన్వయంతో పని చేయాలని తెలిపారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె.హరిత, ఎస్పి నితికా పంత్, అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, కాగజ్ నగర్ డి ఎస్ పి వహీదుద్దీన్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ ఆసిఫాబాద్ మున్సిపాలిటీలో 20 వార్డులు, కాగజ్ నగర్ మున్సిపాలిటీలో 30 వార్డులకు ఎన్నికలు నిర్వహించేందుకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని తెలిపారు. నామినేషన్ల కేంద్రాలలో, పోలింగ్ కేంద్రాలలో అవసరమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని, ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రం, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాలలో భద్రతా చర్యలు, సి సి కెమెరాల ఏర్పాట్లు చేసి పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు నామినేషన్ల స్వీకరణ పై శిక్షణ, జోనల్ అధికారులు, పి ఓ, ఓ పి ఓ లకు శిక్షణ, ఫ్లయింగ్, స్టాటిస్టిక్ సర్వేయలెన్స్ బృందాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఎన్నికల నిర్వహణలో భాగంగా టోల్ ఫ్రీ నెంబర్ 8500844365 ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికలను ప్రశాంతంగా జరిగేలా అధికారుల సమన్వయంతో అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్, కాగజ్ నగర్ మున్సిపల్ కమిషనర్లు గజానన్, తిరుపతి, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.



హైదరాబాదులోని ధర్నా చౌక్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

## రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### - బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి డిమాండ్

**నిర్మల్, జనవరి 27, ప్రభాతవార్త:**

రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని ధర్నా చౌక్ వద్ద బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావ్ అధ్యక్షతన నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన తర్వాత కూడా రిటైర్డ్ ఉద్యోగులకు ప్రయోజనాలు ఇవ్వకపోవడం అన్యాయమన్నారు. ఇప్పటివరకు సుమారు 50 మంది రిటైర్డ్ ఉద్యోగులు మృతి చెందారని, ఇది ప్రభుత్వ నిరక్ష్యాన్లికి నిదర్శనమన్నారు. పెండింగ్‌లో ఉన్న ఐదు డీఏలను ఇప్పటికీ చెల్లించకపోవడంపై ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అధికారంలోకి రాకముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని విమర్శించారు. సీపీఎస్ రద్దు, ఓల్డ్ పెన్షన్ విధానం అమలు, కొత్త పీఆర్సీ ప్రకటన వంటి హామీలు అమలుకాలేదన్నారు. హెల్త్ కార్డులు జారీ చేయకపోవడంతో రిటైర్డ్ ఉద్యోగులు ఆసుపత్రుల్లో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వేతనాల నుంచి కట్ చేసిన పీఎఫ్ మొత్తాలు కూడా చెల్లించడంలేదన్నారు. కాంట్రాక్టర్లకు వేల కోట్ల రూపాయలు చెల్లిస్తున్న ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగుల విషయంలో నిరక్ష ్యం వహిస్తోందని మండిపడ్డారు. వారి సమస్యలు పూర్తిగా పరిష్కరించే వరకు భారతీయ జనతా పార్టీ రిటైర్డ్ ఉద్యోగుల పక్షాన పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు.

## జిల్లాలో మున్సిపాలిటీ కార్పొరేషన్, వార్డ్‌లలో పోటీ చేస్తున్న సిపిఎం అభ్యర్థులను గెలిపించండి

### - మున్సిపాలిటీల అభివృద్ధి సిపిఎం తోనే సాధ్యం

### - సంకె రవి సిపిఎం జిల్లా కార్యదర్శి

**మంచిర్యాల, జనవరి 27, ప్రభాతవార్త**

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో మంగళవారం జిల్లా కమిటీ సమావేశం కామ్రేడ్ కనికరపు అశోక్ అధ్యక్షతన నిర్వహించగా, ఈ సందర్భంగా సంకె రవి సిపిఎం జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ మంచిర్యాల పట్టణంలో వరద ముంపు సమస్య పై, బై పాస్ రోడ్ ఫ్లైఓవర్ బ్రిడ్జి పై రోడ్డు నిర్మాణం చేయాలని, సంగమళ్ళయ్య పల్లె నందు ఒర్రెపై బ్రిడ్జి నిర్మించాలని దీక్ష చేపట్టారు. డ్రైనేజీ, దోమల నివారణకు, సీసీసీ నస్పూర్ బస్టాండ్ వద్ద బస్సు షెల్టర్, టాయిలెట్స్ ఏర్పాటుకై, ఇతర సమస్యల పరిష్కారం కొరకు పార్టీ నిరంతరం పోరాడుతుందని, అదే విదంగా లక్షెట్టిపేట్, చెన్నూరు, క్యాతనపల్లి, పట్టణంలోని ప్రజలకు ఉపాధిహామీ పనులు కల్పించాలని, స్థానిక సమస్యలు పరిష్కరించాలని పోరాటాలు నిర్వహించడం జరిగిందని, ప్రజలు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తూ పట్టణల అభివృద్ధి కొరకు నిరంతరం పోరాడుతున్నాం, కావున రాబోయే మున్సిపాలిటీ కార్పొరేషన్ వార్డ్‌ల ఎన్నికల్లో సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించి పట్టణ అభివృద్ధికి పాటుపడాలని జిల్లాలోని మున్సిపాలిటీల ప్రజలను కోరారు. ఈ సమావేశంలో ఎర్మ పున్నం, గోమాస ప్రకాష్, బోడేంకి చందు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, దుంపల రంజిత్ కుమార్, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.





## వైభవంగా సమ్మక్క సారలమ్మ జాతర

### - ఆర్.కే.-01ఏ గని వద్ద ఘన ఏర్పాట్లు

**మందమర్రి, జనవరి 27, ప్రభాతవార్త**

మందమర్రి పట్టణంలోని ఆర్.కే.-01ఏ గని వద్ద సమ్మక్క సారలమ్మల జాతర నేటి నుండి ప్రారంభమవుతుంది. ఆర్.కే.-01ఏ గని వద్ద నిర్వహించనున్న సమ్మక్క సారలమ్మ జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ జాతరను జనవరి 28 నుంచి 30 వరకు మూడు రోజుల పాటు సంప్రదాయబద్ధంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నారు. గత నలభై సంవత్సరాలుగా నిరంతరంగా కొనసాగుతున్న ఈ జాతర, ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తోంది. జాతరకు ముందు మంగళవారం మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై, కోయ పూజారులు కంక వనం పూజా కార్యక్రమాలను నిర్వహించారు. సమ్మక్క సారలమ్మ జాతర భక్తుల విశ్వాసాలకు ప్రతిబింబమని, ఈ పవిత్ర వేడుక విజయవంతంగా సాగేందుకు యాజమాన్యం పూర్తి సహకారం అందిస్తుందని ఈ సందర్భంగా జీ.ఎం. తెలిపారు. ఆదివాసీ సంప్రదాయాలతో కంక వనం తీసుకురావడం ప్రధాన ఆరాధ్యదైవమైన సమ్మక్క దేవి రాకను పురస్కరించుకుని, సమ్మక్క పూజారులు ఆదివాసీ ఆచారాల ప్రకారం అరణ్య ప్రాంతాల నుంచి వెదురు కర్రలతో కూడిన కంక వనంను పుణ్యక్షేత్రానికి తీసుకువచ్చారు. ఈ కంకవనాన్ని దేవతా ప్రతీకగా భావిస్తూ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతర సమయంలో సమ్మక్క సారలమ్మ దేవతలను గద్దెలపై ప్రతిష్ఠించి, కుంకుమ భరణి, నైవేద్యాలు, బోనాలు, పొంగలి వంటి పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లనూ సిద్ధం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ఏడాది భారీ సంఖ్యలో భక్తులు హాజరవుతారని అంచనా వేస్తున్నారు.

## బోథ్‌లో ప్రేరణ క్రీడా పోటీల ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:**

బోథ్ మండల కేంద్రంలోని పీఎం శ్రీ టిజిఎస్‌డబ్ల్యూఆర్ఎస్ బాలికల పాఠశాల, జూనియర్ కళాశాల మైదానంలో బుధవారం నుండి నిర్వహించనున్న ప్రేరణ (ఆదిలాబాద్ జిల్లా స్థాయి బాలికల క్రీడా, సాంస్కృతిక పోటీలు2026) కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను మంగళవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, క్రీడాకారులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. జనవరి 28 నుండి 30వ తేదీ వరకు మూడు రోజుల పాటు "బాలికా సాధికారత ప్రతిభను గుర్తించడం భవిష్యత్తు నిర్మాణం" అనే నినాదంతో ఈ క్రీడా సంబరాలు జరగనున్నయని తెలిపారు. ఈ వేడుకల్లో భాగంగా మొదటి రోజు ప్రారంభోత్సవంలో గుస్సాడి నృత్య ప్రదర్శన, రెండవ రోజు ప్రత్యేక మ్యాజిక్ షో, మూడవ రోజు ముగింపు వేడుకల్లో జబర్దస్త్ టీమ్ ప్రదర్శన, బహుమతి ప్రదానోత్సవం నిర్వహించనున్నామన్నారు. అందరి సహకారంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ పరిశీలనలో ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి యువరాజ్ మర్మాట్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, జిల్లా పర్యాటక శాఖ అధికారి రవికుమార్, సంక్షేమ శాఖల అధికారులు మిల్కా, రాజలింగం, డిడి అంబాజీ, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల ఇబ్బందులు పట్టని ప్రభుత్వం



**ఉట్నూర్, జనవరి 27 ,ప్రభాతవార్త :**

మండలంలోని ఉట్నూర్ లింగోజితండా ఎక్స్ నుంచి ఆసిఫాబాద్ వరకు ఉన్న ప్రధాన రహదారి భాగా చెడిపోయి, ప్రయాణికులు, వాహణదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, ఈ రహదారికి మరమ్మత్తులు చేయక పోవడం చాలా దారుణమని లంబాడిజేఏసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ జగన్ నాయక్, బానోత రామరావు, ఉపాధ్యక్షులు రాథోడేశేషారా వు,నేతావత్ రాందాస్ నాయక్ విమర్శిం చారు. మంగళవారం వారు ఎక్స్ రోడ్డు నుంచి ఆసిఫాబాద్ వెళ్లే రహదారి పై ఉన్న గుంతలు చూపిస్తూ విచారం వ్యక్తం చేశారు. ఎన్నో సంవత్సరాల నుంచి ఈ రహదారి చెడి పోయియ ఉన్నదని గత ప్రభుత్వం పదేళ్ల పాటు పట్టించుకోలేదని, ప్రస్థుత ప్రబుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతున్న ప ట్టించుకోక పోవడం వల్ల ప్రజలకు ఇబ్బందు లు తప్పడం లేదన్నారు. ఉమ్మడి జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు ఈ రహదారి పై ఎప్పుడు ప్రయాణం చేస్తునే ఉంటారని, ఈ రహదారి గుండా ప్రతిరోజు నార్నూర్, గాదిగూడ, జైనూర్, సిర్పూర్, లిం గాపూర్, కెరమెరి, ఆసిఫాబాద్, తిర్యాని, రెబ్బె తాండూర్, బెల్లంపల్లి, వాంకిడి మండలా ల ఉద్యోగులు, ప్రజలు, వ్యాపారస్థులు, సా మాన్య ప్రజలు, ఎక్కువ ప్రయాణం చేస్తుం టారన్నారు. అయినా పాలకులు నిరక్ష్యం చే యడం సరైంది కాదని ఇప్పటికైనా వెంటనే సంబంధిత ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, ఈ రహదారికి వెంటనే మరమ్మ త్తులు చేపట్టి శాశ్వత పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో త్వరలోనే ఆందోళన కార్యక్రమం చేపడతామని వారు హెచ్చరించారు.

# మనం ఇచ్చే కొద్దిపాటి రక్తం.. ఒక కుటుంబంలో వెలుగులు నింపుతుంది

**- బీజేపి సీనియర్ నాయకుడు డా. కొత్తపల్లి శ్రీనివాస్**

**కాగజ్‌నగర్ రూరల్, జనవరి 27, ప్రభాతవార్త :**

మనం ఇచ్చే కొద్దిపాటి రక్తం ఒక కుటుంబంలో వెలుగులు నింపుతుందని డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం కాగజ్‌నగర్ పట్టణం సర్‌సిల్క్ లోని న్యూట్రిషన్ ప్లస్ వెల్నెస్ సెంటర్ ఆధ్వర్యంలో మార్వాడి యువముంచ్, జీవన్ ధార బ్లడ్ బ్యాంక్ వారి సహకారంతో సుమిత్ గుప్తా నిర్వహించిన రక్తదాన, షుగర్, బిపి పరీక్షల శిబిరానికి బీజేపీ జిల్లా సీనియర్ నాయకులు డా. కొత్తపల్లి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ సమాజంలో రక్తదానం కంటే మిన్నయైన దానం మరొకటి లేదని, ఒకరు ఇచ్చే రక్తం మరొకరి ప్రాణాన్ని కాపాడుతుందని ముఖ్యంగా అత్యవసర సమయాల్లో రక్తం దొరకక ఇబ్బంది పడే పేద రోగులకు ఇటువంటి శిబిరాలు ఎంతో మేలు చేస్తాయని అన్నారు. ఎలాంటి అపోహాలు వద్దని రక్తదానం చేయడం వల్ల ఆరోగ్యం క్షీణిస్తుందనేది అపోహ మాత్రమేనని ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడానికి ముందుకు రావాలని యువత ఇటువంటి సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం వల్ల సమాజం పట్ల బాధ్యత పెరుగుతుందని అన్నారు. ఈ శిబిరంలో జాగృతి మహిళా వెల్ఫేర్ సొసైటీ సభ్యులు నీతో సర్కార్, అనుసరఫ్, స్వాతి దుల్కర్, రేఖా జాజు, కుష్బూ లోయ, అనిత బంగ్, సంతోష్ ఆశావా, కీర్తి జాజు,లతా మంత్రి, శాంతా సోనీ, హీన,అరుణ్ లోయ, కావేటి విజయకుమార్, విజయ్ యాదవ్ పాల్గొన్నారు.



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్



వృద్ధురాలిని పరిక్షిస్తున్న డాక్టర్ శ్రీనివాస్

# విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధన అందించాలి

**- జిల్లా కలెక్టర్ కె. హరిత**

**ఆసిఫాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:**

విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో నాణ్యమైన బోదన చేయాలని కలెక్టర్ కే . హరిత అన్నారు. మంగళవారం ఆసిఫాబాద్ మండలంలోని పాడిబండ గ్రామములో గిరిజన సంక్షేమ శాఖ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదులు, బోధనా విధానం, విద్యార్థుల అభ్యాస స్థాయిని సామర్థ్యాలను పరిశీలించారు. తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థులను పాఠ్యాంశాలకు సంబంధించిన ప్రశ్నలు అడిగి వారి అవగాహన, సామర్థ్యాలను పరీక్షించారు. ప్రతి విద్యార్థి అభ్యాసంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, వెనుకబడిన విద్యార్థులను గుర్తించి అదనపు శిక్షణ అందించాలని ఆదేశించారు. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని కలెక్టర్ పరిశీలించారు. వంటశాల, ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేసి, విద్యార్థులకు రుచికరమైన, పోషక విలువలు గల ఆహారం అందించాలని, కాలం చెల్లిన వస్తువులు ఎట్టి పరిస్థితుల్లో వినియోగించరాదని ఆదేశించారు. భోజన నాణ్యతపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ జరగాలని తెలిపారు. అనంతరం మధ్యాహ్న భోజనంలో వండిన రాగి జావను తాగి రుచి చూశారు. విద్యార్థుల హాజరు శాతం వంద శాతం ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తరచుగా పాఠశాలకు రాని విద్యార్థులను గుర్తించి వారి తల్లిదండ్రులతో చర్చించి పిల్లలను పాఠశాలకు క్రమం తప్పకుండా పంపేలా అవగాహన కల్పించాలని అన్నారు. డ్రాప్‌అవుట్ సమస్యను నివారించేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ కె. హరిత



ఆహార నాణ్యతను పరిశీలిస్తున్న కలెక్టర్ కె.హరిత